క్లుప్తంగా

పోరాట ఫలితమే పోడు పట్టాల పంపిణీ



ఖలీల్‌వాడి : కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితంగానే సీఎం కేసీఆర్ గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. శనివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులే కాకుండా గిరిజనేతరులు కూడా పోడు భూముల్లో ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారన్నారు. భూమిని సాగు చేస్తున్నటువంటి వారికి ప్రభుత్వం వెంటనే పోడు భూముల పట్టాలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు బి రఘురాం, పి హనుమాండ్లు, గంగాధర్ ఉన్నారు.

'మూడు నెలలుగా మంచినీళ్లు రావట్లేదు'



ఖలీల్‌వాడి : నగరంలోని 11వ డివిజన్ ప్రాంతంలోని న్యూబిడ్జి, సాగర్‌హిల్స్, ఆటోనగర్‌లో గత మూనెలలుగా మంచినీళ్లు రావడం లేదని కాలనీవాసులు తెలిపారు. కాలనీవాసులు వివిధ ప్రాంతంలకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. కాలనీ సమస్యలను కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ సయ్యద్‌ఖైసర్ పరిశీలించారు. మంచినీటి కష్టాలను వివరించారు. మంచినీటి కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా స్పందించాలన్నారు. మిషన్‌భగీరథ, మున్సిపల్ కుళాయిల నీళ్లు రాక ఇబ్బందులు పడ్తుతున్నారని తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత నరేందర్‌సింగ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని కులాస్‌పూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీను నాయక్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంతాల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన సూచనలు చేశారు. దంత సమస్యలు ఉన్న విద్యార్థులకు టూత్ పేస్టులు పంపిణీ చేశారు. పాఠశాలలో దంత పరీక్షలు నిర్వహించిన శ్రీను నాయక్ ఆస్పత్రి వారికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మోపాల్ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల 54 వేల 500 విలువల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నరని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ముబారక్‌నగర్‌లో మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్

నిజామాబాద్ సిటీ : బీజేపీ తొమ్మిదేళ్ల సుపరిపాలన గరీబ్ కల్యాణ్ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్‌నగర్‌లో శనివారం మేరా బూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమం జరిగింది. తమిళనాడు రాష్ట్రం నుంచి నిజామాబాద్ రూరల్ మండలానికి బీజేపీ విస్తారక్‌గా నియమితులైన మురుగన్ రాజీ, గురు లింగంలు ముబారక్‌నగర్‌లో పోలింగ్‌బూత్ వారిగా పర్యటించి కేంద్ర పథకాలను వివరించారు. రూరల్ ఇన్‌చార్జి దినేష్ కులాచారి, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, జిల్లా ఉపాధ్యక్షుడు కేపీరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, మూల జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

సిరికొండ : సిరికొండ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను వీడీసీ సభ్యులు కోరారు. నూతనంగా ఎన్నికైన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శనివారం కలిసి సన్మానించారు. గ్రామంలో శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. తగిన నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వీడీసీ చైర్మన్ సంతోష్, రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్, గంగారాం, గోపి తదితరులు ఉన్నారు.

కనిపించే దేవుళ్లు వైద్యులు

వైద్యుల దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులను ఆయా సంస్థలు ఘనంగా సన్మానించాయి. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ఉద్యోగులు కళాశాల ప్రిన్సిపల్ ఇందిర, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ తదితరులను సన్మానించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సత్కరించారు. – సాక్షి నెట్‌వర్క్



మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర తదితరులను సన్మానించిన ఉద్యోగులు



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..



రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో..



గుండారంలో ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో..



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



శబ్ద తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో..



ప్రగతి ఆస్పత్రిలో..

పేదల అభ్యున్నతికి మోదీ కృషి

ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా



కేంద్ర పథకాలను వివరిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్ : పేదల అభ్యున్నతి కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. శనివారం నగరంలోని 15వ డివిజన్ లో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాయకుడు కోర్వ రమేశ్ ఆధ్వర్యంలో గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ మోదీ తొమ్మిదేళ్ల పాలన గురించి ప్రజలకు వివరించేందుకు గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పేదల కోసం ఎన్నో పథకాలను కేంద్రం ప్రవేశపెడుతోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమల్జేయడం లేదని విమర్శించారు. జీరో బ్యాంకు ఖాతా, బేటీ బచావో.. బేటీ పడావో.. ఉజ్వల యోజన, ఉచిత రేషన్ బియ్యం, తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వివరించారు. ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాక్ ఒక వరమని, కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు అమల్జేస్తున్నారన్నారు.

పేదలు బీజేపీతోనే ఉన్నారని, గణేశ్ గుప్తకు దత్తత డివిజన్ నుంచే ఎదురుగాలి తగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు లు రంజిత్, సత్యనారాయణ, మేదరి శేఖర్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, వినోద్ రెడ్డి, బంటు రాము, బూర్గుల వినోద్, భట్టికారి ఆనంద్, కుమార్, మఠం పవన్, హరీష్‌రెడ్డి తదితరులున్నారు.

బోరుబావి పైకప్పు ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్..

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని మంచిప్ప ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న బోరుబావికి శనివారం పైకప్పు ఏర్పాటుచేశారు. 'సాక్షి'లో ప్రచురితమైన 'ప్రమాదకరంగా బోరుబావి' కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. సర్పంచ్ ఇందూరి సిద్దార్థ, ఉప సర్పంచ్ జగదీష్, హెచ్ఎం శోభ ఆధ్వర్యంలో పైకప్పును ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రూప్ -4 పరీక్ష ప్రశాంతం

- ఐడీ ప్రూఫ్ లేదని అభ్యర్థులను అనుమతించని అధికారులు



డిచ్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో ఐడీప్రూఫ్ లేక అనుమతి ఇవ్వకపోవడంతో బయట ఉన్న అభ్యర్థులు

డిచ్‌పల్లి : టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గ్రూప్–4 పరీక్ష డిచ్‌పల్లి మండలం లో ఏర్పాటు చేసిన 6 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగినట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు తెలిపారు. మొత్తం 1944 మంది అభ్యర్థులకు గానూ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల (ధర్మారం(బి)) పరీక్షా కేంద్రంలో 56 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, డిచ్‌పల్లి లో 60 మంది, తిరుమల నర్సింగ్ కాలేజ్ లో 44 మంది, తిరుమల డెంటల్ కాలేజ్ లో 54 మంది, విక్టరీ హైస్కూల్ లో 115 మంది, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్/కాలేజ్ లో 47 మంది మొత్తం 376 మంది గైర్హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు. ధర్మారం(బి) పరీక్షా కేంద్రంలో ఒరిజనల్ ఐడీ ప్రూఫ్ లేదని చెప్పి 15 మంది అభ్యర్థులను పరీక్షకు అనుంతించలేదు. దీంతో వారంతో నిరాశగా వెనుదిరిగారు.

బ్రహ్మగర్జనను సక్సెస్ చేయాలి



డిచ్‌పల్లి : ఈనెల 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బ్రహ్మగర్జన భారీ బహిరంగ సభను సక్సెస్ చేయాలని డిచ్‌పల్లి మండల బ్రాహ్మణసంఘం అధ్యక్షుడు ప్రదీప్ దేశ్‌పాండే నాయకులు పిలుపునిచ్చారు. శనివారం డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో బ్రహ్మగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్, సరూర్‌నగర్ స్టేడియంలో 10వేల మంది బ్రాహ్మణులతో బ్రహ్మగర్జన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రవీణ్ దేశ్‌పాండే, కేదార్‌నాథ్, రామ్‌శ్యాం, సాయిసంపత్, ఆలయ ప్రధాన అర్చకులు సుమిత్ దేశ్‌పాండే, వైభవ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పోడు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

ధర్పల్లి: పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ప్రభుత్వం పోడు పట్టాలని ఇవ్వాలని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి డిమాండ్‌చేశారు. మండలంలోని మరియా తండాలో శనివారం పర్యటించి పోడు భూముల రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పోడు భూముల పంపిణీలో లబ్ధిదారులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. జిల్లాలో 100 శాతం మంది పట్టాల కోసం దరఖాస్తులు చేసుకుంటే కేవలం 30 శాతం మందికి మాత్రమే పోడు పట్టాలను పంపిణీ చేశారని పేర్కొన్నారు. అర్హులకు ఇవ్వకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలరాజు, నాయకులు మధు, అశోక్, రమేష్ నాయక్, శంకర్, పోతన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జక్రాన్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన మర్కంటి నారాయణ సతీమణి మర్కంటి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి పరామర్శించి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, యూత్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సంజీవ్‌రెడ్డి, రాజేంద్ర, ప్రశాంత్, సుధీర్, ప్రేమ్, సాధిక్, గంగామోహన్ పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న వాళ్లందరికీ ఇవ్వాలి..

డిచ్‌పల్లి : నిజామాబాద్ డివిజన్ పరిధిలోని డిచ్‌పల్లి, ఇందల్వాయి, మోపాల్, నిజామాబాద్ రూరల్, మాక్లూర్ మండలాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోడు పట్టాలివ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం డిచ్‌పల్లిలో మాట్లాడారు.

ఎస్సీ వసతి గృహంలో ప్రవేశాలకు ఆహ్వానం

సిరికొండ : మండల కేంద్రంలో గల ప్రభుత్వ షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమాధికారి యం సాయికుమార్‌గౌడ్ తెలిపారు. మూడవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ పిల్లలకు ఎలాంటి రాత పరీక్ష లేకుండా నేరుగా వసతి గృహంలో ప్రవేశం ఇస్తామన్నారు. వసతి గృహం నుంచి పాఠశాల వరకు ఆటో సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, నాలుగు ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్‌లో వసతి గృహంలో సంప్రదించాలని వార్డెన్ కోరారు. 7997802943, 9493927414 నెంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

నేడు గురు మార్గదర్శనం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆలయ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం : వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో నేడు నగరంలోని గాజుల్‌పేట్ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో గురు మార్గదర్శనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, బస్వారాజ్ పటేల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆలయంలో గురు మార్గదర్శనం ఉంటుందని, అనంతరం అన్నదానం ఉంటుందన్నారు. ఆచార వ్యవహారాలు విధి విధానలపై వివరించేందుకు బిచ్కుంద మఠాధిపతి శ్రీ 108 సోమలింగ శివాచార్యా స్వామీజీ, కౌలాస్ మఠాధిపతి, శ్రీ 108 మల్లికార్జున శివాచార్య స్వామీజీ, కద్గాం మఠాధిపతి శ్రీ 108 మల్లికార్జున శివాచార్య స్వామీజీలు గురుమార్గదర్శ నం చేయనున్నారన్నారు. కార్యక్రమంలో కార్యక్రమం ఆర్గనైజర్ శివకుమార్, నాగరాజు పూజారీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఈదులమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



నూతన విగ్రహాన్ని ఆలయానికి తీసుకువస్తున్న దాత వెంకటేశ్

నిజామాబాద్ సిటీ : నగరంలోని అర్సపల్లిలో గ్రామ గడి ప్రాంగణంలో శనివారం గ్రామ దేవత ఈదులమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. మాజీ కార్పొరేటర్ కులాచారి వెంకటేష్ కవిత దంపతులు నూతనంగా నిర్మించిన ఆలయంలో నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేశారు. అర్సపల్లి వీడీసీ ఆధ్వర్యంలో 18 గ్రామ దేవతలకు శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు రాత్రంతా ప్రత్యేక పూజలు చేస్తామని వెంకటేష్ తెలిపారు. గ్రామ దేవలతను ఎదుర్కొని ఆదివారం ఉదయం ఈదులమ్మ వద్దకు తీసుకెళ్ళటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు ఊశయ్య, పెద్దకాపు సిర్ప లింగం, కుర్మ సంఘం అధ్యక్షుడు లండు తిరుపతి, యాదవ్‌ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాల సంఘం అధ్యక్షుడు అబ్బయ్య తదితరులున్నారు.

వారిద్దరూ కమీషన్ దొంగలే..

- అర్వింద్, డీఎస్‌లపై ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి విమర్శ
- అవినీతి లేకుండా పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే..



పోడు పట్టాలు అందజేస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : ఎంపీ అర్వింద్, ఆయన తండ్రి డీఎస్ ఇద్దరూ కమీషన్ దొంగలేనని, వారి ఎంపీ ల్యాడ్ నిధులు రూ. 45 కోట్లను కమీషన్లకు అమ్ముకున్నారని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. శనివారం సాయంత్రం మండలకేంద్రంలోని రైతువేదికలో పోడు పట్టాల పంపిణీ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 171 మంది లబ్ధిదారులకు 277.12 ఎకరాలకు సంబంధించి పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్వింద్, డీఎస్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏ ఒక్క గ్రామానికి కూడా నిధులివ్వలేదన్నారు. పోడు పట్టాలు కావాలనుకునే వారి నుంచి ఎకరానికి రూ.25వేల చొప్పున కాంగ్రెస్ నాయకులు వసూలు చేసేవాళ్లని, వారిదంతా కమీషన్ దందా అని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో డీఎస్ గ్రామాల్లో గుండాగిరీ చేసేవారన్నారు. ప్రజలు కేసీఆర్ ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు. జెడ్పీవైస్‌చైర్మన్ విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ లతా కన్నీరాం, వైస్ ఎంపీపీ అనిత, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, నరేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు



ఇందల్వాయిలో గిరిజనులకు పోడు పట్టాలు అందజేస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి : సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్రంలో గిరిజనులందరికీ పోడు భూములకు పట్టాలు అందిస్తున్నామని, ఇందులో భాగంగా రూరల్ నియోజకవర్గంలో సుమారు 3 వేల మంది లబ్ధిదారులకు పోడు పట్టాలు అందించనున్నట్లు ఆర్టీసీ చైర్మన్,రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ఇందల్వాయి మండలంలోని అన్సాన్‌పల్లిలో శనివారం ఏర్పాటు చేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై 500 ఎకరాల పోడు భూములకు సంబంధించి 333 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో కొందరికి రాలేదని వారికి కూడా ఇస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలు గిరిజనులకు చేసింది ఏమి లేదని, ఎంపీలు అర్వింద్, డీఎస్ వారికి వచ్చిన నిధులతో ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. ఇందల్వాయి–దర్పల్లి రోడ్డు మార్గంలో ఉన్న లింగాపూర్, వెంగల్‌పాడ్ వాగులపై హై లెవెల్ వంతెనల నిర్మాణానికి రూ. 12 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, జెడ్పీటీసీలు సుమన రెడ్డి, బాజిరెడ్డి జగన్, ఎంపీపీ రమేష్ నాయక్, రైతు సమితి మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, తహసీల్దార్ రోజా, ఎంపీడీవో రాములు నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఈగ గంగారెడ్డికి పరామర్శ



గంగవ్వ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండవ

మోపాల్ : నగర శివారులో బోర్గాం(పి)5వ డివిజన్‌లో బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు శనివారం రాత్రి పరామర్శించారు. ఇటీవల ఈగ గంగారెడ్డి తల్లి గంగవ్వ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మృతి ఉన్న కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు బాగారెడ్డి, హన్మాండ్లు, డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రన్న, మల్లారెడ్డి, కిష్టరెడ్డి తదితరులున్నారు.

విద్యార్థినికి సత్కారం



సిరికొండ : నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంకు ఎంపికైన విద్యార్థిని నర్మల శ్రీహితరెడ్డిని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ శనివారం సత్కరించారు. శ్రీహిత మండల కేంద్రంలో ఉన్న ప్రతిభ హైస్కూల్‌లో చదువుతూ నవోదయకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణురాలై ఎంపికైంది. పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, గణేష్, హరీష్, స్వాతి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,550	వెండి (కిలో)	73,700
22 క్యారెట్స్	55,823		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సింగ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	110	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	100	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	50	70	బీట్‌రూట్	50	70
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	30	50
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	70	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	50	70			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సామజవరగమన-10.50 ఎస్‌పీవై(తెలుగు)-1.30,7.30,10.30 ఈ నగరానికి ఏమైంది-4.30
స్క్రీన్-2	ఈ నగరానికి ఏమైంది -10.30,7.30 సామజవరగమన-1.20, 1030 తొలిప్రేమ(తెలుగు)-4.30
స్క్రీన్-3	తొలిప్రేమ(తెలుగు)-10.40 ఈ నగరానికి ఏమైంది-1.35 సామజవరగమన(తెలుగు)-4.30,7.30 సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్(తెలుగు)3డీ-12.00 6.40 ఎస్‌పీవై(తెలుగు) - 3.45,10.25
స్క్రీన్-2	సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)-12.00,3.10,6.20,9.30
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు)-1.10,7.10 మాయపేటిక(తెలుగు)-4.10 నారాయణ అండ్ కం(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఇండియానా జోన్స్(ఇంగ్లీష్)-12.40, 4.00,10.00 లవ్ యు రామ్(తెలుగు)-7.20
దేవి	ఎస్‌పీవై(తెలుగు)
నటరాజ్	సామజవరగమన
లలితామహల్	తొలిప్రేమ -11.15 ,2.15 ఈ నగరానికి ఏమైంది - 6.15 , 9.15
విజయ్	ఆది పురుష్ (తెలుగు)